# టీఎస్‌పీఎస్సీ పరీక్షల ప్రాథమిక కీ నేడు విడుదల

ఈనాడు, హైదరాబాద్: భూగర్భ జలశాఖలో వివిధ పోస్టుల భర్తీకి జూన్ 28, 29న నిర్వహించిన పరీక్షలకు సంబంధించి ప్రాథమిక 'కీ' శుక్రవారం వెబ్‌సైట్లో అందుబాటులో ఉంటుందని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి పార్వతి సుబ్రమణ్యన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# 67,332 అదనపు బెర్తులు

నిరీక్షణ జాబితా (వెయిటింగ్ లిస్టు)లోని ప్రయాణికుల వెసులుబాటుకు 42 రైళ్లల్లో అదనపు బోగీలలో 67,332 బెర్తులను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. జులై 1 నుంచి ఆగస్టు 4 వరకు రైళ్లల్లో అందుబాటులో ఉంటాయి. మొదటితరగతి ఏసీలో 720 బెర్తులు, ద్వితీయ 7,636, తృతీయ 15,488, సాధారణ స్లీపర్‌లో 7,776 బెర్తులు, ఏసీ చైర్‌కార్‌లో 8,928 సీట్లు, సాధారణ సీట్లు 26,784 అందుబాటులో ఉన్నట్లు తెలిపింది.

# అధ్యాపకుల కౌన్సెలింగ్‌కు మార్గదర్శకాలు

జూనియర్ కళాశాలల అధ్యాపకులు 382 మందికి డిగ్రీ కళాశాలల అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించినందున.. వారికి కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు ఇచ్చేందుకు మార్గదర్శకాలు తయారు చేస్తున్నామని తెలంగాణ కళాశాల విద్యాశాఖ కమిషనర్ వాణీప్రసాద్ తెలిపారు. కౌన్సెలింగ్‌ను పారదర్శకంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.